క్లుప్తంగా

స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపిక పోటీలు

యాదగిరిగుట్ట: హైదరాబాద్ హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాలు పొందేందుకు ఈ నెల 24న యాదగిరిగుట్ట జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మండలస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈఓ జంగిటి కృష్ణ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శరత్ యామిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 8688657058 ను సంప్రదించాలన్నారు.

సంస్థాన్ నారాయణపురం: రాష్ట్ర క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు ఈ నెల 24న మండల స్థాయిలో విద్యార్థుల ఎంపిక పోటీలను సర్వేల్ గురుకుల పాఠశాలలో నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ నాగార్జున్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9441192408ను సంప్రదించాలన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): రాష్ట్ర స్పోర్ట్స్ పాఠశాలల్లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 24న ఆలేరు పట్టణంలో మండలస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి జంగిటి కృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ కేంద్రంలోని జెడ్పీ పాఠశాలలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

నేడు ఆత్మకూరు(ఎం)లో..

ఆత్మకూరు(ఎం): హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌లో 4వ తరగతిలో ప్రవేశాల కోసం శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ ఎంఈఓ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి వివరాలకు 9948414871ను సంప్రదించాలన్నారు.

వసతులు కల్పించాలి

భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ హనుమంతు కే.జెండగేకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాంచంద్రయ్య, శివలింగం, దేవేందర్, రామకృష్ణ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇవ్వాలి

రామన్నపేట : పంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కల్లూరి మల్లేశం డిమాండ్ చేశారు. శుక్రవారం రామన్నపేటలో నిర్వహించిన పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 26న నిర్వహించ తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో గొరిగె సోములు, బందెల భిక్షం, బొడ్డుపల్లి వెంకటేశం, నకిరేకంటి రాము, మారయ్య, గంటెపాక శివ, నర్సింహ, మంగమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ల పంపిణీ



ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

భువనగిరి రూరల్ : మండలంలోని వీరవెల్లి, బస్వాపురం గ్రామాల్లోని దివ్యాంగులకు ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఇండియా వారు సమకూర్చిన ట్రై సైకిళ్లను శుక్రవారం ఎంపీపీ నరాల నిర్మల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటోమెటిక్ వెహికిల్స్, ట్రైసైకిళ్లను వికలాంగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తంగళ్లపల్లి కల్పన శ్రీనివాస్, లలిత మల్లయ్య, రేగు శ్రీశైలం, సర్దార్ శ్రీను, చిన్నం శివ, పంచాయతీ కార్యదర్శి సంతోష్, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీకి సన్మానం

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రానికి వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను శుక్రవారం పలువురు కాంగ్రెస్ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్, పిట్టల బలరాజు, జలీల్, గుమిడెల్లి రమేష్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

భువనగిరి క్రైమ్ : పట్టణ కేంద్రంలోని రాయగిరిలోని యునిటీ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ ఎం.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో రూరల్ ఎస్సై సంతోష్ కుమార్, జి.గోవర్ధన్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, యునిటీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.సరిత, ఏఓ సునీత పాల్గొన్నారు.

గోదాం నిర్మాణ పనుల పరిశీలన

మోత్కూరు : మోత్కూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘం (సింగిల్‌విండో) ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న గోదాం నిర్మాణ పనులను శుక్రవారం ఆ సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు పరిశీలించారు. వీలైనంత త్వరగా గోదాం నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు.

ఆర్థికసాయం అందజేత

చౌటుప్పల్ : అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని దేవలమ్మనాగారం గ్రామ మాజీ ఎంపీటీసీ మల్కాపురం నర్సింహాకు రాజీవ్ స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో శుక్రవారం రూ.20వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యదర్శి ఖయ్యూం, నల్ల నర్సింహ, ఇంద్రసేనారెడ్డి, నర్సింహ, దేవేందర్, రమేష్, భార్గవ్, శేఖర్ ఉన్నారు.

ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం



చౌటుప్పల్ : పైలాన్ పార్కులో యోగా చేస్తున్న బీజేపీ నాయకులు



భూదాన్‌పోచంపల్లి : యోగాసనాలు వేస్తున్న డీఎంహెచ్‌ఓ పాపారావు

భువనగిరి : భువనగిరి పట్టణంలో బీజేపీ మహిళా యువ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలో నిర్వహించిన వేడుకల్లో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి, శ్రావణి, రాణి, మాధవి, లక్ష్మీ, మౌనిక, రమణ,రమ్య, ప్రిన్సిపల్ మల్లేషం తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ హైస్కూల్లో శుక్రవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తోటకూరి యాదయ్య పాల్గొన్నారు.

ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాలలో..

శ్రీ లక్ష్మీనర్సింహహహ స్వామి డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్, జి రమేష్, అధ్యాపకులు భాస్కర్ పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

భువనగిరి క్రైం: మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు యోగా దోహదపడుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు తెలిపారు. అంతర్జాతీయ యోగా డేను పురస్కరించుకుని భువనగిరి కోర్టు ఆవరణలో శుక్రవారం యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా భువనగిరి ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా బోధకుడు ఉప్పల రవి, చింతల అనీల్, శ్రీ రామచంద్ర మిషన్ ఆర్ట్‌ఫుల్ మెడిటేషన్ జ్ఞాన బోధకులు చేకూరి నర్సింహ చారి, నామోజు నరేష్ యోగా ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో బీబీనగర్ ఎస్‌ఎల్‌ఎన్‌ఎస్ నేచర్ ప్యూర్ వైద్యశాల డాక్టర్ కార్తీక్ రెడ్డి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి వి.మాధవి లత, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి డి.నాగేశ్వర్‌రావు, అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి.కవిత, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు బి.హరినాథ్, కృష్ణ, నాగారం అంజయ్య, ఎస్.జైపాల్ పాల్గొన్నారు.

మండలంలోని బస్వాపురం, వీరవెల్లి గ్రామాల్లో నిర్వహించిన యోగా వేడుకల్లో ఎంపీపీ నరాల నిర్మల పాల్గొన్నారు. అలాగే దివ్యబాల స్కూల్‌లో యోగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఫాదర్ కాటరాజు, కరస్పాండెంట్ కాట చిన్నప్ప, ప్రిన్సిపల్ హరికష్ణ, రాము గౌడ్, మహేశ్వరి, జ్యోతి, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిరంజన్‌వలీ, సూపరింటెండెంట్ ఎలిమినేటి లోకేశ్వర్‌రెడ్డి, ఏఈఓ మనీష, పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు.

వలిగొండ : యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో కలిసి యోగా చేశారు. అదే విధంగా మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో బీజేపీ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నోముల మల్లేశం, పరుశురాములు, విక్రమ్,నకిరేకంటి మొగులయ్య, రాచకొండ కృష్ణ, దంతూరి సత్తయ్య,బచ్చు శ్రీనివాస్,గంగాదారి దయాకర్, అప్పిశెట్టి సంతోష్, పిట్టల రాజు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్‌సీసీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు యోగేశ్వర్ రావు, ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేశ్, ఉపాధ్యాయులు సాంబశివ, హరనాథ్ రెడ్డి, నవీన్ కుమార్, ఖాజీ అలి, సత్యనారాయణ, మురళీ, రవి, వేణు, లక్ష్మమ్మ, స్వర్ణలత, కవిత, స్వరూపారాణి, మీరా, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : జెడ్పీ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు

బొమ్మలరామారం : మండలవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మోడల్ స్కూల్ విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిల్వేరు మహేష్, కేదరినాథ్, సీనయ్య.అనిల్ కుమార్, రవి బాబు, అన్నపూర్ణ, శివప్రియ, సంగీత తదితరులు పాల్గొన్నారు.

యోగాను జీవితంలో భాగం చేసుకోవాలి

మోటకొండూర్: యోగాను జీవితంలో భాగం చేసుకోవాలని మహాత్మా జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో యోగా దినోత్సవాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నవనీత, కొరటికంటి వినోద్‌కుమార్, గడసంతల మధుసుదన్, బాలగంగాధర్‌రెడ్డి, శ్రీనివాసాచార్యులు, భాగ్యలక్ష్మీ, గీత పాల్గొన్నారు.

యోగాతో మానసిక ఒత్తిడి దూరం

చౌటుప్పల్ : యోగాతో మానసిక ఒత్తిడి దూరమవుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని పైలాన్‌పార్కులో బీజేపీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానికులతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, మున్సిపల్, గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఆలె చిరంజీవి, దాసోజు భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, కంది లక్ష్మారెడ్డి, కైరంకొండ అశోక్, మారగోని దేవేందర్, పాండు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో..

జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణ నిర్వహించిన యోగా దినోత్సవంలో జడ్జి మహతీవైష్ణవి పాల్గొని యోగాసనాలు వేశారు. మున్సిపాలిటీ పరిధి లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ పరిశ్రమలో యోగా వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో దివీస్ వైస్ ప్రెసిడెంట్‌లు సజ్జా రామకృష్ణ, జి.హేమంత్‌కుమార్, శ్రీనివాస్‌రావు, జనరల్ మేనేజర్‌లు పెండ్యాల సుధాకర్, గుబ్బల బాలకిషోర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, కేవీబీ.కృష్ణారావు, ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.



వలిగొండ : ఉపాధి కూలీలతో కలిసి యోగా చేస్తున్న అడిషనల్ డీఆర్‌డీఓ సురేష్

గుండాలలో..

గుండాల : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ఈజీఎస్ కూలీలు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ పాలడుగు యాదయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ పాలెపు అయిలయ్య, పాలడుగు ఎల్లయ్య, పాలడుగు భిక్షమయ్య, పాలడుగు యాదయ్య, పాలడుగు విష్ణు, మల్లయ్య, అబ్బయ్య, ఎల్లేష్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో, బీజేపీ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విద్యానికేతన్ పాఠశాల ఆవరణలో యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రధానోపాధ్యాయులు తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి, బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య, గౌరు శ్రీనివాస్, జితేందర్‌రెడ్డి, కాంబోజు మహేందర్, సతీష్, గూడె మధుసూదన్, సజ్జనం మనోహర్, చేకూరి మల్లేష్, జినుకల దశరథ, సైదులు, వనం అంజయ్య, టంగుటూరి వెంకన్న, సత్యనారాయణ, శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు.

యోగా సాధనతోనే సంపూర్ణ ఆరోగ్యం

భూదాన్‌పోచంపల్లి : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పాపారావు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు శిల్పిని, యశోదా, జిల్లా ఆయూష్ అధికారి పృథ్వీరాజ్, మధుసూదన్‌రెడ్డి, స్వాతి, లలిత, రామకోటేశ్వర్‌రావు, శ్రీవాణి, యోగ శిక్షకులు డాక్టర్ గీత, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.

బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..

బోధి ధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో విద్యార్థులతో కలిసి యోగాసనాలను వేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి అసోసియేషన్ అధ్యక్షుడు సీత భాస్కర్, శిక్షకురాలు కొయ్యడ సంధ్య, రామకృష్ణ, విడెం రామనాథం, కిరణ్, కేమ విష్ణుమూర్తి, సీత కృష్ణ, కొండ మడుగు మల్లేష్, కడవేరు చంద్రశేఖర్, చిల్వేరు బాలనర్సింహ, దోర్నాల బాలరత్నం, కొయ్యడ లింగస్వామి, ముత్యాలు పాల్గొన్నారు.



బీబీనగర్: ఎయిమ్స్‌లో యోగా ఆసనాలు వేస్తున్న డైరెక్టర్, వైద్యులు

రాజాపేటలో..

రాజాపేట : మండలంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ని ఆయా పాఠశాలల్లో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రాజాపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎయిమ్స్‌లో..

బీబీనగర్: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ వైద్య కళాశాలలో శుక్రవారం యోగా ఆసనాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా మండలంలోని ఆర్మీ డిగ్రీ గురుకుల మహిళా కళాశాలలో యోగా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎయిమ్స్ డైరెక్టర్ వికాస్ బాటియా, మెడికల్ సూపరింటెండెంట్ అభిషేక్ అరోరా, డీన్ రాహుల్ నారంగ్, యోగా రీసెర్చ్ గీత, వైద్యులు బిపిన్, ప్రిన్సిపాల్ పాండురంగశర్మ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: జాతీయ యోగా దినోత్సవాన్ని యాదగిరిగుట్ట స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ సెంటర్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల అధికారి కె. ధనుంజనేయులు యోగా, స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి సైదులు, కార్యదర్శి సిల్వర్ సైదులు, వెంకట్, సంతోష్, పరశురాములు, మురళి పాల్గొన్నారు.

రామన్నపేట : యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యంను పొందవచ్చని రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోషియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు చినుకాని శివప్రసాద్, ఎంపీపీ పూస బాలమణిబాలనర్సయ్య అన్నారు. శుక్రవారం జిల్లా యువజన -క్రీడల కార్యాలయం, రాష్ట్ర యోగా స్పోర్ట్స్ అసోసియేషన్, బీజేపీ మండలశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని వేర్వేరుగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా యువజన క్రీడల అధికారి కె.ధనుంజయ్, బొడ్డుపల్లి లింగయ్య, నకిరేకంటి మొగులయ్య, ఎలె చంద్రశేఖర్, అంజయ్య, బండ మధుకర్‌రెడ్డి, దుర్గయ్య, రాజ్‌కుమార్, సత్యనారాయణ, బోనగిరి పాల్గొన్నారు. కోర్టు ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జీ ఎ.ప్రదీప్, అధనపు జూనియర్ సివిల్‌జడ్జీ ఎస్.చందన పాల్గొన్నారు.



భువనగిరి క్రైం : కోర్టు ఆవరణలో యోగా చేస్తున్న న్యాయమూర్తులు, న్యాయవాదులు



చౌటుప్పల్ కోర్టు ఆవరణలో..



ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా చేస్తున్న విద్యార్థులు



రామన్నపేట : ప్రభుత్వ ఆస్పత్రి ఆవరణలో..

నేడు మండల సర్వసభ్య సమావేశం

మోత్కూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శనివారం ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ పోరెడ్డి మనోహర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

రామన్నపేట : రామన్నపేట మండల సర్వసభ్య సమావేశాన్ని శనివారం ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ బి.యాకుబ్‌నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరు కానున్నట్లు తెలిపారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

భూదాన్‌పోచంపల్లి : మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో జరిగిన ఉపాధి హామీ పథకానికి సంబంధించి శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రాపర్తి భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జాతీయ ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలో చేపట్టిన రూ.2.64 కోట్ల పనులపై ఈ నెల14 నుంచి 20వ తేదీ వరకు సామాజిక తనిఖీ బృందాలు సోషల్ ఆడిట్ నిర్వహించి గ్రామసభలు నిర్వహించారని తెలిపారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం



చౌటుప్పల్ : ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్ : నీట్‌లో జరిగిన అవకతవకలను నిరసిస్తూ కాంగ్రెస్‌పార్టీ, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణ కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, బ్లాక్, మున్సిపల్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ్మగౌడ్, బోయ దేవేందర్, నాయకులు ఖయ్యూం, బాలకృష్ణ, నర్సింహ్మ, భార్గవ్, మాదగోని శేఖర్, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, చెరుకు లింగస్వామి, ఊడుగు రమేష్ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: నీట్‌లో అవకతవకలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలో పీఎం మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, రాసమళ్ల యాదయ్య, నయీంషరీఫ్, మందుగుల బాలకృష్ణ, గోపాల్, రమేష్, శంకరయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

చర్య తీసుకోవాలని వినతి

భువనగిరి : ప్రైవేటు పాఠశాలల్లో జరుగుతున్న అక్రమాల పై చర్య తీసుకోవాలని కోరుతూ తెలంగాణ దళిత సేన ఆధ్వర్యంలో శుక్రవారం డీఈఓ నారాయణరెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశం, సున్నం ప్రసాద్, కృష్ణ ఉన్నారు.

చంద్రయ్య మృతికి సంతాపం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని జనగాం గ్రామానికి చెందిన గీతా పనివారల సంఘం, కల్లు గీతా కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు బొంగు చంద్రయ్య గౌడ్ (76) గురువారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు. ఆయన మృతదేహాన్ని సీపీఐ నల్లగొండ, యాద్రాది జిల్లాల కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోద శ్రీరాములు సందర్శించి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం మురళీధర్‌రెడ్డి, బెలిదె చెంద్రశేఖర్, పందుల యాదగిరిగౌడ్, మొగుదాల సత్తయ్యగౌడ్ పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయసాధనకు కృషిచేయాలి



భువనగిరి : జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని శుక్రవారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, జడల అమరేందర్, కొల్పుల అమరేందర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కిష్టయ్య, సుభాష్ పాల్గొన్నారు.

వలిగొండ : ప్రొఫెసర్ జయశంకర్ ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మొగుళ్ళ శ్రీనివాస్,ఎండీ అఫ్రోజ్, పబ్బు స్వామి , కొండూరు వెంకన్న, సంగిశెట్టి క్రిష్టఫర్, మారగోని శ్రీనివాస్ గౌడ్. శీలం స్వామి. జోగు అంజయ్య, నోముల శంకర్. గంధమల్ల మల్లమ్మ, ఐటి పాముల పుష్ప, కదిరేణి స్వామి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో శుక్రవారం ఆచార్య జయశంకర్ వర్ధంతిని బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, బాలరాజు, రమేష్, శ్రీకాంత్, నరేష్, పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆచార్య జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆజ్ కమిటీ మెంబర్ ఎం.డి.షర్ఫోద్దీన్, ఇమ్మడి దశరథ గుప్తా, వెంకన్న, యాదగిరి, మాదరబోయిన అయిలయ్య, లింగమల్లు, యాదగిరి పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటిమట్లలో, మున్సిపల్ కేంద్రంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమల్లో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాయకులు చెరుకు ఉప్పలయ్య, గనగాని రమేష్, కుర్మిల్ల రాములు, ఎర్రబెల్లి ముత్తయ్య, సోమనర్సమ్మ, దుర్గాలక్ష్మి, మల్లయ్య, సోమిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, ఉపాధ్యాయులు లింగమల్లు, ఉప్పలయ్య, రామానుజమ్మ, కృష్ణవేణి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి ఇవ్వాలి

రామన్నపేట : నిరుద్యోగులకు నిరుద్యోగభృతి ఇవ్వాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పలుగ్రామాల్లోని నిరుద్యోగులను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంటప్రజానాట్యమండలి జిల్లాఅధ్యక్షుడు గంటెపాక శివ, నాయకులు వేముల సైదులు, నవ్య, ప్రశాంతి, సరస్వతి, నరేష్, నర్మద తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట రూరల్ (ఆలేరు రూరల్): ఆలేరు పట్టణంలోని వడ్డెర బస్తీ కాలనీలో డీఎంఎఫ్ కింద మంజూరైన నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలు పాటించి పనులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, కౌన్సిలర్ చింతలఫణి సునీత, శ్రీనివాస్ రెడ్డి, ఉప్పలయ్య, ఆంజనేయులు, సతీష్, శ్రీకాంత్, భాస్కర్, పాండు, యాదగిరి, సత్తయ్య, శంకర్, శ్రీను పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణోత్సవం



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

రాజాపేట : మండలంలోని రేణికుంట సంకల్ప సిద్ధి శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని శుక్రవారం అంత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఆలయ అర్చకులు సాంప్రదాయ బద్ధంగా కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కూర భద్రినాథ్, ఎల్లారెడ్డి, సూదిరెడ్డి నాగిరెడ్డి, వట్టం రాఘవేంద్ర, సమ్మెట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బూర్గు భాగ్యమ్మ నర్సిరెడ్డి, ఎంపీటీసీ మౌనిక నాగేష్, రాఘవరెడ్డి, ప్రభాకర్, కృష్ణమూర్తి పలువురు భక్తులు తదతరులు పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీగణపతి హోమం

మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు. ఐదు రోజులపాటు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు లక్ష్మీ గణతి ఉపాసకులు తిగుళ్ల శ్రీ నివాస శర్మ, ఆలయ పూజారి రామకృష్ణ శర్మ లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రమేష్, బెజుగం ఆత్మలింగం, సోమరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో సోలిపురం చంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, మల్లేషం, సోమ వెంకటేశ్వర్లు, మంగేష్, వెంకట్‌రెడ్డి, సోమయ్య, సోలిపురం శైలజ, తిరుమల్‌రెడ్డి పాల్గొన్నారు.

వేముల మహేందర్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడుదాం



భూదాన్‌పోచంపల్లి : వేముల మహేందర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : వేముల మహేందర్ ఉద్యమ స్ఫూర్తితో పోరాడుదామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు అన్నారు. శుక్రవారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో వ్యవసాయ కార్మిక సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ వర్ధంతి సందర్భంగా 'వ్యవసాయ కార్మికులు-కనీస వేతనాల చట్టం అమలు'పై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి అధ్యక్షతన ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల పెంటయ్య, గంగదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, స్వామి, గుంటోజి శ్రీనివాస్ చారి, పల్లెర్ల ఆంజనేయులు, వివేకానంద, నర్సింహ, అన్నంపట్ల కృష్ణ, ముత్యాలు, లావుడియా రాజు, ఎల్లయ్య, నర్సింహ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం వేముల మహేందర్ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, అంజిరెడ్డి, కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, నెల్లికంటి జంగయ్య, నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, గూడూరు కృష్ణారెడి పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకుడు వేముల మహేందర్ వర్ధంతిని శుక్రవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు సిర్పంగి స్వామి, తుర్కపల్లి సురేందర్, చీర్క శ్రీశైలం రెడ్డి, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కల్కూరి రామచందర్, గర్దాసు నర్సింహ, కొండే కిష్టయ్య, కందడి సత్తిరెడ్డి, భిక్షపతి, కొండూరు సత్తయ్య, చెరుకు జంగయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సుందరయ్య కాలనీలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం రాష్ట్ర నాయకుడు వేముల మహేందర్ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, రాములు, రాచకొండ రాములమ్మ, లక్ష్మి, కందుకూరి అంజమ్మ, సత్తమ్మ, శ్రావణి పాల్గొన్నారు.

ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలి



వినతిపత్రం అందజేస్తున్న ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ప్రతినిధులు

భువనగిరిటౌన్ : ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులను అరికట్టాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టర్ హనుమంతు కే. జెండగేకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పు ల శాంతి కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విచ్చల విడిగి ఫీజులు వసూలు చేయడంతో పాటు పాఠ్య, నోటు పుస్తకాలు అమ్ముకాలు చేస్తు న్నారని డీఈఓకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. ఆరు మండలాలకు ఓకే ఎంఈఓ ఉండడం వలన పర్యవేక్షణ లోపంతో ప్రైవేట్ పాఠశాలలు దోపిడికి అలవాటు పడ్డారన్నారు. నిబంధనలు పాటించని ప్రైవేటు పాఠశాలలపై చర్య తీసుకోవాలన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సూరారం జానీ, నవీన్, భరత్ వినిల్ తదితరులు పాల్గొన్నారు.